


నేటి
# ఆంధ్ర వార్త
సూక్ష్మమైన ప్రభావవంతమైన సమాచారం
జాతీయ తెలుగు దినపత్రిక
విశ్లేషణ
AP/2025/0703/6592/142








e-paper https://www.andhravartha.in gmail - netiandhravartha@gmail.com

ప్రచురణ : కడప ఎడిటర్ : యస్ . రమేష్ కుమార్ సంపుటి : 01 సంచిక : 104 ఆదివారం 02 - 11 - 2025 పేజిలు : 08, వెల రూ. 4 రూ/

Published From Kadapa : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool, Thirupathi, Anantapuram, Hyderabad


# కాశీబుగ్గలో తొక్కిసలాట

- కాశీబుగ్గలో ఘోర ప్రమాదం
- ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు,ముగ్గురి పరిస్థితి విషమం
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో విషాదం చోటు చేసుకుంది. వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఘటనలో 9 మంది భక్తులు చనిపోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిని కాశీబుగ్గలోని ఆస్పత్రికి తరలించారు.కాశీబుగ్గ చిన తిరుపతిగా పేరొందిన విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడంతో ఏడుగురు భక్తులు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. తొక్కిసలాటలో 13 మందికి గాయాలు కాగా వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పలాస ఆస్పత్రిలో ఉన్నవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం వివరణ ఇచ్చంది. ఇవాళ ఆలయానికి 15 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.ప్రతి వారం 1500 నుంచి 2 వేల - మిగతా 2 లో

## తొక్కిసలాట అత్యంత దురదృష్టకరం



2 లో

- కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి
- మృతుల్లో చిన్నారి ఉండటం తీవ్రంగా కలచివేసిందన్న పవన్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా
- మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ
- ఆలయాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి

# టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- మొంథా తుపానులో ఉత్తమ సేవలు అందించిన వారికి సీఎం అభినందన
- సైక్లోన్ మొంథా ఫైటర్లుగా గౌరవిస్తూ తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం
- తుపాన్ నష్టాన్ని తగ్గించగ-లిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు



మొంథా తుపాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగానికి పిలుపునిచ్చారు. ప్రతీ సంక్షోభం ఓ అవకాశం అన్న సీఎం ఈసారి తుపాను నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. అనుభవాన్ని మున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని వెల్లడించారు.ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమం నిర్వహించారు. మొంథా తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం - మిగతా 2 లో

# తీవ్ర పేదరికానికి చరమగీతం

# దేశంలోనే తొలి రాష్ట్రంగా కేరళ!

- కేరళలో తీవ్ర పేదరికాన్ని నిర్మూలించినట్లు ప్రభుత్వ ప్రకటన
- అసెంబ్లీలో అధికారికంగా వెల్లడించిన సీఎం పినరయి విజయన్
- ఈ ఘనత సాధించిన దేశంలోనే తొలి రాష్ట్రం తమదేనన్న ప్రభుత్వం
- 2021లో ప్రారంభించిన ప్రత్యేక ప్రాజెక్టు ద్వారా ఈ విజయం
- క్షేత్రస్థాయి సర్వేలతో 64,006 పేద కుటుంబాలను గుర్తించి ఆదుకున్న సర్కార్
- నీతి ఆయోగ్ నివేదిక తర్వాత మిగిలిన పేదలపై దృష్టి సారించినట్లు వెల్లడి



కేరళ రాష్ట్రం ఒక చారిత్రక మైలురాయిని అందుకుంది. రాష్ట్రంలో తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారికంగా ప్రకటించారు. కేరళ ఆవిర్భావ దినోత్సవమైన నవంబర్ 1న, శనివారం నాడు శాసనసభ వేదికగా ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ ఘనత సాధించిన దేశంలోనే తొలి రాష్ట్రం కేరళ అని ఎల్డీఎఫ్ ప్రభుత్వం స్పష్టం చేసింది.2021లో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్టు" విజయవంతం కావడంతో ఈ ఫలితం సాధ్యమైంది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 64,006 కుటుంబాలను 'అత్యంత నిరుపేద' కుటుంబాలుగా గుర్తించారు. ఆ తర్వాత వారిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు నాలుగేళ్ల లక్ష్యంతో ప్రత్యేక పథకాలను అమలు చేశారు.ఈ విజయం వెనుక ఉన్న ప్రణాళికను స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి ఎం.బి.రాజేశ్ ఇటీవల వివరించారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం దేశంలోనే అత్యల్ప - మిగతా 2 లో

## కాఫీ ప్యాకెట్లలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్

- ముంబై ఎయిర్ పోర్టులో మహిళ అరెస్ట్
- ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 4.7 కిలోల కొకైన్ పట్టివేత
- కొలంబో నుంచి వచ్చిన మహిళ వద్ద డ్రగ్స్ స్వాధీనం
- కాఫీ ప్యాకెట్లలో అత్యంత చాకచక్యంగా డ్రగ్స్ స్మగ్లింగ్
- మహిళతో పాటు సిండికేట్‌లోని మరో నలుగురిని అరెస్ట్ చేసిన డీఆర్ఐ
- డ్రగ్స్ రవాణాకు భారతీయ మహిళలను వాడుకుంటున్న అంతర్జాతీయ ముఠాలు



2 లో

## భారత్‌లో దారుణంగా వాయు కాలుష్యం



2 లో

- ఒక్క ఏడాదే 17 లక్షల మంది బలి!
- ప్రఖ్యాత లాన్సెట్ జర్నల్ నివేదికలో వెల్లడైన సంచలన విషయాలు
- 2010తో పోలిస్తే 38 శాతం పెరిగిన కాలుష్య మరణాలు
- వాతావరణ సంక్షోభమే ఆరోగ్య సంక్షోభం అని హెచ్చరించిన డబ్ల్యూహెచ్‌వో
- ఢిల్లీలో 15 శాతం పెరిగిన శ్వాసకోశ సంబంధిత కేసులు
- గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగిన పీఎం 2.5 స్థాయిలు

## అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యా

- ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన
- ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత
- తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత
- ఎవరైనా బావ ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్న
- అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి



2 లో

# తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి

- రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ బృందాలు భేటీ
- ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, డిఫెన్స్ అంశాలపై క్రిస్టోఫర్ కూటర్ బృందంతో చర్చ
- తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కెనడా హైకమిషనర్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులను ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్‌కు వివరించిన సీఎం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందాలు వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు.కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందంతో జరిగిన సమావేశంలో ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెనడా హైకమిషనర్‌కు వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. స్టార్టప్స్, - మిగతా 2 లో

## ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయి

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- రాహుల్ దేశ ప్రధాని కావాలన్న జగ్గారెడ్డి
- నిధులు తేవడంలో కేసీఆర్, జగన్, బాబు విఫలమయ్యారని ఎద్దేవా
- మోదీ పాలనలో ఉద్యోగాలు, ఉపాధి కరువయ్యాయని వ్యాఖ్య



2 లో

# సంపాదకీయం

## ‘తాత్కాలిక సంధి’ కాలం!



ఎట్టకేలకు అమెరికా – చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాట లకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది. ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. ‘కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు’ అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన ‘అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను’ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది. ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరో పిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు. దేశంలో కొనుగోలు శక్తి పడిపోవటంతో సరుకు అమ్ముడు కాక మార్కెట్లు నేలచూపు చూస్తున్నాయి. 2035 నాటికి ఏఐలో అగ్రగామిగా మారి తిరిగి పుంజుకోవాలనుకుంటున్నా అమెరికా నియంత్రణలు అడ్డంకిగా మారాయి. విద్య, నైపు ణ్యాల్లో భారీగా వ్యయం చేయాలనుకుంటున్న చైనా అందుకవసరమైన పెట్టుబడుల కోసం చూస్తోంది. అపురూప ఖనిజాల నియంత్రణ ద్వారా ఇప్పటికైతే అమెరికాను దారికి తెచ్చుకుంది. వచ్చే ఏప్రిల్‌లో బీజింగ్ సందర్శిస్తానని ట్రంప్ అంటున్నారు గనుక ఆ లోగా ఈ ‘తాత్కాలిక సంధి’ సామరస్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# కాశీబుగ్గలో తొక్కిసలాట

**మొదటిపేజీ తరువాయి** – మంది భక్తులు దర్శనం కోసం వస్తారని హోంమంత్రి అనిత తెలిపారు. ఆలయం మొదటి అంతస్తులో ఉంటుందని అన్నారు. 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడిపడిందని చెప్పారు. రెయిలింగ్ ఊడిపడటంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో భక్తులు మృతిచెందడం బాధాకరమని అనిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామన్నారు. గాయపడినవారికి ప్రాణాపాయం లేదని తెలుస్తోందని హోంమంత్రి తెలిపారు. ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండాను కలెక్టర్, ఎస్పీ పిలిపించారు. ఆలయంలో హరిముకుంద్‌పండా నుంచి వివరాలు సేకరించారు.

**మృతి చెందిన భక్తుల వివరాలు :** మృతులు టెక్కలి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన ఏదూరి చిన్నమ్మి (50), టెక్కలి మండలం పిక్కసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేటకు చెందిన ఎం.నీలమ్మ (60), మందస మండలం బెల్లుపటియాకు చెందిన డి.రాజేశ్వరి (60), నందిగామ మండలం శివరామపురానికి చెందిన సి.యశోదమ్మ (56), మందస మండలం గుడిభద్రకు చెందిన రూప, కాశీబుగ్గ రోటరీనగర్‌కు చెందిన డొక్కర అమ్ములు (55), మందసకు చెందిన బోర బృందావతి (60), సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన లోళ్ల నిఖిల్ (12)గా గుర్తించారు.

**క్షతగాత్రుల వివరాలు :** బి.కళ, డి.కాంతమ్మ, సి.కాంతమ్మ, పి.నాగమ్మ, డి.భారతి, పి.సూరమ్మ, పి.గౌరి, ఆర్.రమాలక్ష్మి, జి.చిట్టెమ్మ, ఎస్.వెంకటమ్మ, పి.జయమ్మ, పి.సీతమ్మ, పి.నరసమ్మ, బి.మమత, బి.సరోజినమ్మ గాయపడ్డారు.

**ఘటనపై మోదీ దిగ్భ్రాంతి :** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని మోదీ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారాన్ని ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు :** ఈ ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన కలచివేసిందని, దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో జరిగిన విషాదకర ఘటనపై విచారణ చేపడుతామన్నారు. కార్తీక మాసంలో శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని పవన్? కల్యాణ్ సూచించారు.

**దిగ్భ్రాంతి గురైన మంత్రి లోకేశ్ :** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భక్తులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. క్షతగాత్రు లకు ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోందని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషతో లోకేశ్ మాట్లాడారు. విచారం వ్యక్తం చేసిన మంత్రులు: కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై పలువురు మంత్రులు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన అనంతరం మంత్రి అచ్చెన్నా యుడు ఆలయానికి హుటాహుటిన బయల్దేరారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఘటనాస్థలికి అదనపు పోలీసు బలగాలను తరలించామన్నారు. ఘటనాస్థలిలో సహాయక చర్యలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్?లు దగ్గరుండి పర్యవేక్షించారు. కాశీబుగ్గ తొక్కిలాట ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్‌లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఆలయ విశేషాలు:** గత నాలుగేళ్ల క్రితం ఆలయ నిర్మాణాన్ని వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త హరిము కుంద్‌పండా ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు కొనసాగుతున్నాయి. దాదాపు 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయాన్ని హరిముకుంద్‌పండా నిర్మించారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించడం విశేషం. వెంక టేశ్వరస్వామి ఆలయానికి ప్రతి శనివారం భారీగా తరలి వస్తుంటారు.

# టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

**మొదటిపేజీ తరువాయి** – అందించారు. తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పని చేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. తుపానుపై సమాచారాన్ని ముందుగానే ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించి కాపాడాం. ప్రార్థనా మందిరం చుట్టూ వరద నీరు వస్తే 15 మందిని కాపాడాం. వరద నీటిని తొలగించే పనులు వేగంగా జరిగాయి. సాంకేతికతతో పాటు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సహకరించారు. రాయలసీమకు కరవు, కోస్తాంధ్రకు తుపాన్లు : రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయన్న సీఎం, ఒకటి రాయలసీమకు కరవు, రెండోది కోస్తాంధ్రకు తుపాన్లని వివరించారు. సమర్ధ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో రాయలసీమలో కరవు అనేది లేకుండా చేశామన్నారు. మొంథా తుపాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేస్తే, వారంతా అద్భుతంగా పని చేశారని కొనియాడారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించామని వెల్లడించారు. అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించామన్నారు. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశామని వివరించారు. అతి పెద్ద తుపాన్?ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశామని ముఖ్యమంత్రి అన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించామని సీఎం అన్నారు. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని కోరారు.

# కాఫీ ప్యాకెట్లలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్

**మొదటిపేజీ తరువాయి** – ముంబై విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించారు. కొలంబో నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద నుంచి సుమారు రూ. 47 కోట్ల విలువైన 4.7 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాఫీ ప్యాకెట్లలో అత్యంత చాకచక్యంగా దాచి తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మహిళతో పాటు మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు డీఆర్ఐ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్దిష్ట సమాచారం మేరకు, కొలంబో నుంచి ముంబై విమానాశ్రయానికి చేరుకున్న మహిళను డీఆర్ఐ అధికారులు అడ్డుకున్నారు. ఆమె లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కాఫీ ప్యాకెట్లలో దాచిన 9 పౌచ్‌లు బయటపడ్డాయి. వాటిని ప్రాథమికంగా పరీక్షించగా, అందులో ఉన్నది కొకైన్ అని నిర్ధారణ అయింది. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు, ఈ డ్రగ్స్ తీసుకునేందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించి, ఈ రాకెట్‌కు ఫైనాన్స్, లాజిస్టిక్స్ సహకారం అందిస్తున్న మరో ముగ్గురిని కూడా అరెస్ట్ చేశారు. నిందితులందరిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలు భారతీయ మహిళలను కొరియర్లుగా వాడుకుంటున్నాయని, ఆహార పదార్థాలలో డ్రగ్స్ దాచి రవాణా చేస్తూ కొత్త పంథాను ఎంచుకున్నాయని డీఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. గత నెలలో ఢిల్లీలో కూడా డీఆర్ఐ భారీ ఆపరేషన్ నిర్వహించి, 26 మంది విదేశీయులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 108.81 కోట్ల విలువైన హెరాయిన్, కొకైన్, యాంఫెటమైన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు గుర్తుచేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్‌పై లోతైన దర్యాప్తు చేస్తున్నట్లు డీఆర్ఐ వెల్లడించింది.

# భారత్‌లో దారుణంగా వాయు కాలుష్యం



**మొదటిపేజీ తరువాయి** – భారత్‌లో వాయు కాలుష్యం పెను భూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. ప్రభుత్వం ఎంతగా కాదన్నా దేశంలో ఇది అత్యంత తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోందని మరోసారి రుజువైంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది. 2010తో పోలిస్తే ఈ మరణాల సంఖ్య ఏకంగా 38 శాతం అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రఖ్యాత “లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్” నివేదిక ఈ చేదు నిజాలను వెలుగులోకి తెచ్చింది. 71 విద్యాసంస్థలు, ఐక్యరాజ్యసమితి ఏజెన్సీలకు చెందిన 128 మంది నిపుణులు ఈ నివేదికను రూపొందించారు. శిలాజ ఇంధనాలపై మితిమీరి ఆధారపడటం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విఫలమవడం ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపుతోందో ఇది స్పష్టం చేసింది. ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ, “వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. పెరుగుతున్న ప్రతి డిగ్రీ ఉష్ణోగ్రత ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలిగొంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలను చంపుతోంది. అయితే, వాతావరణ మార్పులపై సరైన చర్యలు తీసుకుంటే అదే మనకు గొప్ప ఆరోగ్య అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలవు” అని వివరించారు. నివేదిక ప్రకారం, 2001–2023 మధ్య కాలంలో భారత్ సుమారు 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. కేవలం 2023లోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి. గడిచిన పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం 3.6 శాతం మేర తగ్గింది. ఈ నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దీని కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య 15 శాతం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతులో మంట, అలసట, తలనొప్పి వంటి లక్షణాలు వారిని వేధిస్తున్నాయి. అపోలో ఆసుపత్రికి చెందిన పల్మనాలజీ నిపుణుడు డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ “గాలిలోని ప్రమాదకర కాలుష్య కారకాలు క్యాన్సర్, గుండె పనితీరు మందగించడం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఈ నెలల్లో రోగుల సంఖ్య 15 శాతం పెరిగింది. వారు కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతోంది” అని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం గత వారంలో ఢిల్లీలో పీఎం 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. ఇది గత ఐదేళ్లలో అత్యధికం కావడం గమనార్హం.

# ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయి





**మొదటిపేజీ తరువాయి** – దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, నేడు ప్రధాని మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో 14, ఆంధ్రప్రదేశ్‌లో 20 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ ప్రధాని అయితే తెలంగాణ అభివృద్ధి చెందడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు. రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయంపై ఇప్పటి నుంచే ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో పదేళ్లు కేసీఆర్... ఏపీలో జగన్, చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రంలోని బీజేపీకి మద్దతు ఇచ్చినా, రాష్ట్రాలకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని జగ్గారెడ్డి ఆరోపించారు. రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణల వల్లే దేశంలో ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, నేడు కోట్లాది మందికి ఉపాధి లభిస్తోందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామాల్లో పేదలకు అండగా నిలిచిందన్నారు. గత పదేళ్ల బీజేపీ పాలనలో మహిళలకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు దొరకలేదని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాని మోదీని ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. కేసీఆర్, జగన్, చంద్రబాబు ముగ్గురూ మోదీ నీడలోనే పాలన సాగించారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 300 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ప్రజలను కోరారు. మాట ఇస్తే నిలబెట్టుకునే వ్యక్తి రాహుల్ గాంధీ అని, ఆయన కుటుంబం అలాంటిదేనని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యా

**మొదటిపేజీ తరువాయి** – బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. సొంత బావ ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వార్తలు వినగానే తనకు ఏదోలా అనిపించేదని ఆమె అన్నారు. ‘జాగృతి జనం బాట’ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయం జరిగితే భరిస్తాను... కానీ అవమానాన్ని మాత్రం సహించబోనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను పార్టీతో విభేదించానని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని కవిత అన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చాక వారు తనకు టచ్‌లోకి వచ్చారని ఆమె వెల్లడించారు. ‘జనం బాట’లో పాత బీఆర్ఎస్ కేడర్ తనతో మాట్లాడుతోందని చెప్పారు. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయపడ్డారు.



# తొక్కిసలాట అత్యంత దురదృష్టకరం

**మొదటిపేజీ తరువాయి** – శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన చెందారు. ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు పోటెత్తడంతో ఈ విషాదం జరిగిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పవన్ కల్యాణ్, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల వద్ద భక్తుల రద్దీని నియంత్రించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

# తీవ్ర పేదరికానికి చరమగీతం , దేశంలోనే తొలి రాష్ట్రంగా కేరళ!

**మొదటిపేజీ తరువాయి** – పేదరిక రేటు (0.7 శాతం) కేరళలో ఉందని తేలిందని, అయితే ఆ కొద్దిమందిని కూడా ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఆహారం, ఆరోగ్యం, నివాసం, జీవనోపాధి వంటి సూచికల ఆధారంగా క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి అత్యంత నిరుపేదలను గుర్తించినట్టు చెప్పారు. ఈ సర్వేల ద్వారా 64,006 కుటుంబాలకు చెందిన 1,03,099 మందిని గుర్తించి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందించింది. ఈ కేంద్రీకృత ప్రణాళిక ఫలితంగానే ఇప్పుడు రాష్ట్రంలో తీవ్ర పేదరికం అనేది గతంగా మారిందని ప్రభుత్వం చెబుతోంది.

# తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి



**మొదటిపేజీ తరువాయి** – ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందంతో జరిగిన సమావేశంలో, భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర వార్త
ఆదివారం 02 - 11 - 2025

# పేద ,మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం.

## వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి.





**ఆంధ్రవార్త పులివెందుల నవంబర్ 1** ;పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతోకూటమిప్రభుత్వం చెలగాట మాడుతుందని,మెడికల్ కాలేజీలు కూటమిప్రభుత్వంప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకుశాపంగా మారుతుందని, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని, వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలకార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి,రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జేఎన్టీయూ విద్యార్థులకుమెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించి వారితో సంతకాలు చేయించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమారుతుందని, కోట్ల రూపాయలు పెట్టి మెడికల్ షీట్లు కొనాల్సిన పరిస్థితి తెస్తుందని వారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను ఆపాలన్నారు. లేదంటే వైకాపా పార్టీ ఆధ్వర్యంలోఉద్యమిస్తామన్నారు. మెడికల్ కాలేజీకి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డినిర్మాణంచేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పించిన కమిషనర్ రాముడు



**ఆంధ్ర వార్త పులివెందుల నవంబర్ 1;** నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్రఅవతరణసందర్భంగా మున్సిపల్ కమిషనర్డిరాముడుమరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్. హాఫీజుల్లా మున్సిపల్కార్యాలయంనందుఅమర జీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష ద్వారా ప్రాణ త్యాగం వల్ల ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మున్సిపల్ రెవెన్యూ అధికారి ముని కుమార్ మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తలను వేరు చేసే పరికరం ఆవిష్కరించిన లయోలా కళాశాల విద్యార్థులు



**ఆంధ్ర వార్త పులివెందుల నంబర్ 1** ;పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల తృతీయసంవత్సరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్న ఆవిష్కరణ చేశారు.విద్యార్థులుతడిమరియుపొడి చెత్తలనువేరుచేసేప్రత్యేకపరికరాన్ని రూపొందించారు.ఈపరికరంద్వారాకళాశాల ప్రాంగణంలో తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు,పునర్వినియోగంకోసంసరైన విధంగా నిర్వహించుకోవచ్చు.విద్యార్థులుఈపరికరాన్ని స్వయంగా డిజైన్ చేసి, తయారు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ వాణా , మరియు ఫిజిక్స్ విభాగానికి చెందిన సుజిత విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. వారు ఈ ఆవిష్కరణ పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త దిశ చూపుతుందని తెలిపారు.

## ప్రతి గడపకు కోటి సంతకాల సేకరణ

### 590 జీఓని రద్దు చేయాలి



**ఆంధ్ర వార్త వేంపల్లె నవంబర్ 01** :వైఎస్ఆర్సీపిఅధిష్టానంమేరకు తలెట్టినకోటిసంతకాలసేకరణ కార్యక్రమాన్ని ఆ పార్టీ శ్రేణులు ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజల నుంచి సంతకాల సేకరణ నిర్వహించారు. శనివారం స్థానికబండలఉత్తన్నవీధిలో ప్రారంభమైనకోటిసంతకాలసేకరణ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సీనియర్ నేత రామచంద్రారెడ్డి, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దురదృష్టకరం అన్నారు. దీంతో ఎంతో మంది పేద విద్యార్థులకు వైద్యవిద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరం అవుతుందన్నారు. అలాగే గత వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధి, రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని, పేదల పక్షపాతిగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం వీటికి విరుద్ధంగా ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు పన్నిన పన్నాగం శోచనీయం అన్నారు. వీటిని ప్రైవేటీకరణకు సిఎం చంద్రబాబు 590 జీఓని జారీ చేశారన్నారు. వెంటనే ఆ జీఓని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు మణిగోపాల్ రెడ్డి, అంజీ, గణేష్, కమతం రాజా, సుధాకర్, నాగేంద్ర, బండల షుకూర్, ముత్యాల బాబు, మోహన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యంపై అవగాహన

### ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి



**ఆంధ్రా వార్త వేంపల్లె నవంబర్ 01:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్విభాగంఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు అధికారి డా.ఓబుల్ రెడ్డి వెల్లడించారు. శనివారం తంగేడుపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లోవిస్తృతఅవగాహన కార్యక్రమాలనుఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అమల్ ఆరోగ్య రాజ్ మానసిక వికాసంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు.మారుతున్నవాతావరణపరిస్థితులు, పర్యావరణ కాలుష్యం వల్ల పంట దిగుబడి పెంచేందుకు, అధిక రసాయన ఎరువుల వాడకం ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, వీటి నివారణకు ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకం అని డా.ఓబుల్ రెడ్డి వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ బ్రహ్మం మాట్లాడుతూ జీవామృతం, ఘనమృతం, మీనా అస్త్రం, పంచగవ్యం వంటి వాటిని ఎలా తయారు చేయాలి, ఎలా ఉపయోగించాలి, వీటి వల్ల కలిగే ఫలితాలను వివరించారు. అంతేకాకుండా హెల్త్ అధికారిణి సంధ్యా ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలని వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షమీనా బాను, ఉపాధ్యాయుడు రాఘవరెడ్డి, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిషేధంపై వివిధ పోటీలు

### ఎన్ఎస్ఎస్ అధికారి డా.రవికుమార్



**ఆంధ్ర వార్త వేంపల్లె నవంబర్ 01:** మత్తుపదార్థాలనిషేధంపై విధ్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించినట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఏఓ, ఎన్ఎస్ఎస్ విభాగంఅధికారిడా.రవికుమార్ వెల్లడించారు.శనివారంప్రత్యేకశిబిరాలు ముగింపు సందర్భంగా ఆయా గ్రామాల్లో డిజిటల్ అవేర్నెస్ వాట్సాప్ ఈ గవర్నెన్స్ ద్వారా వివిధ రకాల పోటీల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, డా.రత్నకుమారి, డా.తిరుపతి రెడ్డి, కోనప్ప, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం ఉష శిక్షణ




**ఆంధ్ర వార్త వేంపల్లె నవంబర్ 01:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోపిఎంఉషలింగ సమగ్ర సమానుత్తపథకంశిక్షణ తరగతులు ప్రారంభమైనట్లుప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. దాదాపు 15 రోజులపాటుజరిగేశిక్షణ తరగతుల ద్వారాఆర్టిఫిషియల్ఇంటలి జెన్స్ (ఏఐ),విద్యార్థులకు ఉద్యోగ కల్పన తదితర అంశాలపై ప్రతి రోజు రెండుగంటలపాటువివరి ంచనున్నట్లు తెలిపారు. సమాన హక్కులు, ఆదరాభిమానం అందించడం, సురక్షిత, గౌరవప్రదమైన పని, జీవన వాతావరణం కల్పించడం పిఎం ఉష పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర పట్ల అవగాహన, ఉద్యోగ కల్పన అనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆశక్తి గల విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనవచ్చని, మరిన్ని సమాచారం కోసం కళాశాల ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన మిత్ర సేవలపై అవగాహన

### ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్







**ఆంధ్ర వార్త వేంపల్లె నవంబర్ 01** :దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మన మిత్ర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్ అన్నారు.శనివారం ఇడుపులపాయలో ఎన్ఎస్ఎస్విధ్యార్థులుప్రతిఇంటింటికీవెళ్లివీటి పయోగం, ప్రయోజనాలను వివరించారు. మన మిత్ర ద్వారా దాదాపు 254 సేవలను పొందవచ్చని, అలాగే ఇంటి నుంచే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తిపన్ను, విద్యుత్ బిల్లులు, హాల్ టికెట్ లు, ఫలితాలను ఫోన్ ద్వారా పొందే అవకాశం ఉందని డా.రవికుమార్ వెల్లడించారు. భువన్ టూడి ద్వారా రైతులకు సంబంధించిన సర్వే నెంబర్ లు, సరిహద్దులు, మీ భూమి పోర్టల్ ద్వారా భూ వివాదాలు, భూ హక్కులు,అడంగల్ తదితర వాటిపై సమాచారం తెలుసుకోవచ్చన్నారు. డిజిటల్ పేమెంట్, ఆన్లైన్ మోసాలు గురి కాకుండా ప్రజలకు విద్యా వాలంటీర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు డా.కోనప్ప, డా.రత్నకుమారి, డా.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



**ఆంధ్ర వార్త మైదుకూరు నవంబర్ 1** :అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగఫలితంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని మైదుకూరు స్థానిక మార్కెట్ కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం ( ఎస్ టి యు ) జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టిరామమోహన్,ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష 1952 అక్టోబర్ 19న ప్రారంభించి డిసెంబర్ 15, 1952న ఆయన మరణంతో ముగిసి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు దారితీసిందని ఆ తర్వాత 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ ఏర్పడింది అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ . మైదుకూరు హెడ్మాస్టర్ ఎస్ యమ్ డి ఇలియాస్ అహమ్మద్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆయన త్యాగం నేటి తరానికి స్ఫూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల ఆర్థిక కార్యదర్శివిజయ్ నరసింహ రాజు, ఎస్ టి యు సీనియర్ నాయకులు దరిశ శ్రీనివాసులు, అందే బాలగంగాధర్రావు,రాధానరసింహరాజు,కెఆనందరావు,గుండాపద్మనాభయ్య,మూడే సురేంద్రనాయక్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు చెప్పినా పద్ధతి మార్చుకొని సచివాలయ సిబ్బంది





**ఆంధ్ర వార్త మైదుకూరు నవంబర్ 1** :ఎన్నిసార్లు చెప్పినా పద్ధతి మార్చుకొనిమైదుకూరు3వ సచివాలయముకొద్దిమందిసిబ్బంది. మైదుకూరుమున్సిపాలిటీనాలుగోవార్డు లోనీచౌదేశ్వరినగర్యందుకౌన్సిలర్ ముందు చూపుతోచౌడేశ్వరినగర్నందుఇం డ్లమధ్యలోప్రైవేట్స్థలాల్లోముళ్ళ కంపపెరిగిప్రజలుకష్టాలుపడుతున్నార నివిషపుసర్పాలుసంచరిస్తు న్నాయ ని వర్షపు నీరు వస్తే బయటికి వెళ్ళవని ప్రవేట్ స్థలాలఓనర్లనుఅవేర్నెస్చేసి ముళ్ళకంప తీసివేసే విధంగా చర్యలు తీసుకోమని కౌన్సిలర్కమిషనర్కువ్రాతపూర్వ కంగా విన్నవించినతరువాతకమిషన ర్సచివాలయసిబ్బందినివార్డులో పర్యటించి చర్యలుతీసుకోమని చెప్పిన ప్పటికీ పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న మైదుకూరు 3 వ సచివాలయ సంబంధిత శాఖ సిబ్బంది ముళ్ళకంపకు తోడు మొంథా తుఫాను ప్రభావంతో వర్షపు నీరు ఇండ్ల మధ్యలో ఎక్కువై చౌదేశ్వరి నగర్ గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారు. గౌరవ కమిషనర్ విధుల పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న 3వ సచివాలయ సిబ్బంది పైన చర్యలు తీసుకోనీ ప్రైవేట్ స్థలాల యజమానులను గుర్తించి సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ విన్నవించుకుంటున్నారు.



## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

### మర్యాదపూర్వకంగా కలిసి నా

### జిల్లా ఎస్పీ విశ్వనాథ్ ఐపీఎస్

**ఆంధ్ర వార్త కడప బ్యూరో నవంబర్ 1:** కడప నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి గౌ.జస్టిస్డా వెంకట జ్యోతిర్మయి ప్రతాప ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేసిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

## మద్యం సేవించి వాహనం నడిపే 107 మంది పై కేసు నమోదు.

**ఆంధ్ర వార్త మైదుకూరు నవంబర్ 1** :మైదుకూరు అర్బన్ పీఎస్ పరిధిలో గత ఆరు నెలల కాలంలో మద్యం సేవించి మోటారు వాహనాలు నడిపే 107 మంది పై కేసులు నమోదు చేయడం అయినది అలాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి ప్రజా శాంతి కి భంగం కలిగించే 162 మంది పై కూడా కేసులు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరచడం అయినది. కావున మద్యం సేవించి మోటారు వాహనాలు నడపడం వారికి మరియు ఎదురుగా వస్తున్న వాహనదారులకు కూడా ప్రమాదం అని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వలన ప్రజల శాంతి భద్రతలకు భంగం కలుగుతుందని మైదుకూరు సబ్ ఇన్స్పెక్టర్ కే. రమణారెడ్డి తెలిపారు.

## జిఎన్ఎస్ఎస్, కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యల స్వీకరణ.



**ఆంధ్ర వార్త కడప బ్యూరో నవంబర్ 1 :** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్గాఅదనపుబాధ్యతలను స్వీకరించారు.ఇప్పటి వరకు జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.) స్పెషల్ కలెక్టర్ (ఎఫ్.ఏ.సి.)గా విధులు నిర్వహించిన ఎస్. నీలమయ్య రిలీవ్అవ్వడంతో ఆ స్థానాన్ని అన్నమయ్య జిల్లాజేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగింది. ఆ మేరకు అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్ లో జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.), కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలేరు - నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పథకంలో భాగంగా అన్ని రకాల భూసేకరణ, పరిహారం, విస్తరణ సంబందిత అన్నిరకాల పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా పెండింగ్ లేకుండా చర్యలు చేపడతామన్నారు.

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ..!పెంచికల పాటి వెంకట సుబ్బయ్య నాయుడు



**ఆంధ్ర వార్త కడప బ్యూరో నవంబర్ 1:** దువ్వూరు మండలం కేంద్రంలోని సచివాలయ సిబ్బంది తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం,మైదుకూరుఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ సూచనల మేరకు దువ్వూరు కేంద్రంలో సచివాలయ సిబ్బందితోకలిసిలబ్ధిదారులఇంటివద్దనే పెన్షన్ పంపిణీ చేయడమైనది.ఈ సందర్భంగా పెంచికల పాటి వెంకట సుబ్బయ్య నాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని,పేదల సంక్షేమంకోసం కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని పెంచికల పాటి వెంకట సుబ్బయ్య నాయుడు తెలియజేశారు.

## ప్రధాని మోడీ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### డాక్టర్ నర్రెడ్డి.తులసిరెడ్డి



**ఆంధ్ర వార్త వేంపల్లె నవంబర్ 01** :సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీచేసినవ్యాఖ్యలు హాస్యాస్పదంఅనికాంగ్రెస్రాష్ట్రనేత డా.తులసిరెడ్డిఅన్నారు.శత్రువుల ఇళ్లలోకిచొరబడికొడతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమ వలసదారుల పేరుతో కొన్నివందలమందిభారతీయులనుఅమెరికాప్రభుత్వం చేతులకుసంకెళ్ళువేసి,కాళ్లకు గొలుసులు కట్టి సైనిక విమానంలో 24 గంటల పాటు పశువుల కంటేహీనంగారవాణా చేసినప్పుడుఈప్రగల్భాలు ఏమయ్యాయని తులసిరెడ్డి ప్రశ్నించారు. మెక్సికో, కొలంబియా దేశాలు నిరసన తెలిపాయని, కొన్ని దేశాలు తమ విమానాలు పంపించి తమ దేశ పౌరులను గౌరవప్రదంగా తీసుకువచ్చాయని తెలిపారు. కానీ మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి నిరసన కూడా తెలియజేయ లేదన్నారు. ఇప్పుడు మాత్రం ఉత్తర కూమార ప్రగల్భాలు పలకడం సిగ్గు చేటన్నారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి మిత్ర దేశమైన రష్యా నుంచి చమురు దిగుమతి నిలుపుదలను మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. ఇంతకంటే పిరికిపంద చర్య మరొకటి ఉంటుందా? అన్నారు. నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నట్లు మోడీ పదేపదే మాట్లాడడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ ని ప్రధాని చేసిందని, పటేల్ ని ఉప ప్రధాని, హోంమంత్రి చేసిందన్నారు. అయితే మోడీ గురువైన అద్వానీకీ పంగనామం పెట్టలేదా? ప్రధాని, రాష్ట్రపతి పదవి ఎందుకు ఇవ్వలేదో తెలపాలని కోరారు. జమ్ము, కాశ్మీర్ విషయంలో నెహ్రూ, పటేల్ దార్శనికతతో అవి భారత్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మహాత్మాగాంధీ, ఇందిరా, రాజీవ్ దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేశారన్నారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమానికి బిజెపికి సంబంధమే లేదన్నారు

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం!

## బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత పి.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




**ఆంధ్ర వార్త తొండూరు నవంబర్ 1:**, కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టీవీఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11 వ తారీకు ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలనితొండూరుమండల వైసీపీ నాయకుడు వైయస్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.. ఈ కార్యక్రమాలకు తొండూరు మండల వైకాపా నాయకులు మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి,వారి బ్రదర్స్ ఆయనకు ఘనస్వాగతం పలికి గజమాల దుశాల్వతో సత్కరించి కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు.తొండూరు మండలం తేలూరు గ్రామంలో వైయస్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన వైసిపి సీనియర్ నాయకుడు బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి, బ్రదర్స్, మండల వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం మెడికల్ ప్రైవేటీకరణ చేస్తే కలిగేటువంటి నష్టాల గురించి వివరిస్తూ,కోటి సంతకాలతో కూటమిని నిలదీద్దాం అని,కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాదారణతో ప్రజా ఉద్యమానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని,రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్యదూరమవుతుందన్నారుమెడికల్కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్లవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లోపెట్టినకారణంగాఆసేవలు నిలిచిపోయాయన్నారు.పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. మెడికల్ కళాశాలల పీపీపీని వ్యతిరేకించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి వి సుబ్బారెడ్డి వారి బ్రదర్స్ వారి సన్నిహితులు మండల వైకాపా నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు శాపం.



**ఆంధ్రవార్తపెండ్లిమర్రినవంబర్01:ఓ**మొయిళాకాలువగ్రామంలోమెడికల్కాలేజీలుకూ టమి ప్రభుత్వంప్రైవేటీకరణచేయడంవిద్యార్థులభవిష్యత్తుకుశాపంగా మారుతుం దని,వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైసిపి జిల్లా అధ్యక్షుడుపిరవీంద్రనాథ్ రెడ్డి కమలాపురంఇన్చార్జి నరేన్ రామానుజన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్కాలేజీప్రైవేటీకరణవ్యతిరేకంగా కోటి సంతకాలకార్యక్రమాన్ని వైయస్సార్సీపి మండల కన్వీనర్ రమణారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్యయాదవ్ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడంతో వారే స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. ఈసందర్భంగాజిల్లాపరిషత్వైస్చైర్మన్బాలయాదవ్మాట్లాడుతూమెడికల్కాలేజీలుప్రైవేటీక రణచేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు. పేద విద్యార్థులు మెడికల్ సీట్ కొనాలంటే కోట్లు డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంటుంది అన్నారు. మెడికల్ కాలేజీకి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కూటమీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పివైకాపాజెండాఎగరేస్తాంఅన్నారు.వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుకోసం17మెడికల్కాలేజీలుమాజీముఖ్యమంత్రివైయస్జగన్మోహన్రెడ్డినిర్మాణం చేపట్టడంజరిగిందన్నారు.5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసిఅందుబాటులోకితీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి మాజీ పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి సర్పంచ్ హుస్సేన్ గంగయ్య పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

### ప్రభుత్వ పనితీరుపై ప్రజల మండిపాటు






**బ్రహ్మంగారిమఠం నవంబర్ 1 ఆంధ్ర వార్త:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా, నేడు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి బ్రహ్మంగారి మఠం లో రెడ్ల అన్నదాన సత్రం నందు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల విషయంలో కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు వైయస్సార్ సిపి పోరాటం చేస్తుందన్నారు. ప్రైవేటీకరణ విషయంలో ప్రజల్లో వచ్చిన ఆగ్రహాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి గవర్నర్ కు అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోవైస్సార్సీపీ నాయకులు దొడ్ల సుబ్బారెడ్డి, చికెన్ సెంటర్ గురుమూర్తి, యల్లటూరు శివారెడ్డి, లెక్కల రమణారెడ్డి, బాలకృష్ణ, రత్న కుమార్, నాగార్జున నాయుడు, గాజుల రామయ్య, గాజులవెంకటేష్,మనోహరాచారి,జోగయ్యమరియువైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవత వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..!



**( ఆంధ్ర వార్త)వింజమూరు నవంబర్ 1న :**వింజమూరు మండలంలోని ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగిన దేవత మల్లికార్జునరావు %-%సుజాత దంపతుల కుమార్తె లక్ష్మీ మానస వివాహ వేడుకలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య ఆతిథిగా హాజరై నూతన వధూవరులను స్వయంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధూవరుల భవిష్యత్తు జీవితము సుఖసంతోషాలతో, సంపద, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని వేడుకకు మరింత శోభను చేకూర్చారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**(ఆంధ్ర వార్త) నెల్లూరు బ్యూరో.కావలినవంబర్ 1:**కావలి పట్టణానికి చెందిన తెదేపా సీనియర్నాయకులు, రాష్ట్ర లీగల్ సెల్ఉపాధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాసులునివాసంలో శనివారంఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో ప్రజలందరికీ శాంతి, ఆనందం కలగాలని కోరుకుంటున్నాను. స్వామివారి చల్లని చూపులు కావలి నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి" అన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ..!







**ఆంధ్ర వార్త నెల్లూరు బ్యూరో తుమ్మలపెంట నవంబర్ 1** :తుమ్మలపెంటకు చెందిన వాయిల శ్రీనివాసులు %-% శ్రీమతి పార్వతమ్మ కుమార్తె నుజ వివాహం కార్యక్రమం శనివారం అల్లూరు మండలం, నార్త్ మోపూరు గ్రామం %ణ౨=% కళ్యాణ మండపం లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిపాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించారు..వధూవరుల భవిష్యత్తు జీవితము సుఖసంతోషాలతో, సంపద, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..కావలి రూరల్ మండలం గ్రామానికి చెందిన వాయిల శ్రీనివాసులు రమాదేవి వారి సత్యనారాయణ వ్రతం, తుమ్మలపెంట స్వగృహం నందు జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి .కావలి రూరల్ ఎస్సై తిరుములరెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్,కార్యక్రమం శనివారం కావలి పట్టణంలోని %ా=% కన్వర్షన్ జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని వేడుకకు మరింత శోభను చేకూర్చారు.

# నిరుపేదల ఇళ్లు అంటే అంత నిర్లక్ష్యమా






**(ఆంధ్ర వార్త )నెల్లూరు బ్యూరో సర్వేపల్లి నవంబర్ 1** :గిరిజనులు, దళితులను మోసం చేసిన వారిపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేయాలివరిగొండలో ఒక్క బేస్మెంట్ కూడా పనికిరాదని తేల్చిన ప్రత్యేక టీమ్ అమాయకులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు కాంట్రాక్టర్ల గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే...ప్రతి ఇంటిని తిరిగి నాణ్యతతో కట్టించాలి..లేదంటే బొక్కలో వేయాలినా ఎస్సీలు, నా ఎస్టీలు, నాబీసీలు అంటూ జగన్మోహన్ రెడ్డి వాళ్ల కొంప ముంచేశాడుఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా తోటపల్లి గూడూరులోని కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిబీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించాను ఎస్టీ కాలనీలో యాటగిరి కోనమ్మ ఇంటిని బేస్మెంట్ స్థాయిలోనే వదిలేయడం చూశాను వైసీపీ ప్రభుత్వంలో రూ.15 వేలతో తూతూ మంత్రంగా బేస్మెంట్ వేసి రూ.70 వేలు డ్రా చేసేసుకున్నారు గిరిజన మహిళ అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుని వైసీపీ నాయకుడు ఆ సొమ్ము తీసేసుకున్నాడు బేస్మెంట్ స్థాయిలోనే ఈ విధంగా దోపిడీకి పాల్పడితే ఆ ఇళ్లలో గిరిజనులు నాలుగు కాలాలు ఎలా నివసించాలి ఒక్క కోనమ్మే కాదు...వేలాది మంది గిరిజనులు, దళితులు, నిరుపేదలను ఇలాగే మోసం చేసేశారు టీడీపీ హయాంలో రూ.2.30 లక్షలుగా ఉన్న యూనిట్ కాస్ట్ ను జగన్మోహన్ రెడ్డి రూ.1.80 లక్షలకు తగ్గించారు. రూ.1.80 లక్షల్లో రూ.లక్ష వైసీపీ నాయకులు, కాంట్రాక్టర్లు తినేస్తే మిగిలిన డబ్బులతో కట్టిన ఇళ్లు ఎన్ని రోజులు ఉంటాయిగిరిజనులు, దళితులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు ఈ ఘటనలపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేయాలి డబ్బు మెక్కేసిన వారి దగ్గర కక్కించి తిరిగి ఆ ఇళ్లను నాణ్యతతో కట్టించాలి తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీసులు అందరూ కలిసి పేదలకు న్యాయం చేయాలి..ఇళ్లు నాణ్యతతో కడితే సరి..లేదంటే బొక్కలో వేయండిపేదల ఇళ్ల నిర్మాణంలో ఇంత నిర్లక్ష్యమా...గిరిజనులు, దళితులు అంటే లెక్కలేదా కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయుడు గిరిజనుల ఇళ్ల యూనిట్ విలువను రూ.75 వేలు పెంచి రూ.2.55 లక్షలు చేశారు దళితులు, బీసీల ఇళ్ల యూనిట్ విలువను రూ.2.30 లక్షలకు పెంచారు జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నన్నాళ్లు నా ఎస్టీలు, నా ఎస్సీలు, నా బీసీలు అంటూ వాళ్ల కొంపలు ముంచాడు వరిగొండలో గిరిజనుల ఇళ్లను పరిశీలించేందుకు నిన్న ఒక ప్రత్యేక టీమ్ వచ్చింది..ఒక్క ఇంటి బేస్మెంట్ కూడా పనికిరాదని ఆ టీమ్ తేల్చిందిపనికిరాకుండా బేస్మెంట్లు కట్టిన వారి గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే తిరిగి ఆ ఇళ్లు కట్టించాల్సిందే

# కావలి రైతులు సంతోషంగా ఉన్నారు

### తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలను ఎదుర్కొన్న అధికారులకు అభినందనలు

### పకృతి వైపు ఎదురు చూడాల్సిన అవసరం లేదు,

### రైతుల సంతోషంగా పంటలు పండించుకోవచ్చు..

### ఇరిగేషన్ అధికారులతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సమీక్ష సమావేశం..

### వరుణ దేవుడి కరుణతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంతో - కావలి సస్యశ్యామలంగా మారుతోంది!"ు

### ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి




**(ఆంధ్ర వార్త) నెల్లూరు బ్యూరో కావలి నవంబర్ 1** :తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలకు కావలి నియోజకవర్గం లో అన్ని చెరువులకు కూడా పుష్కలంగా నీరు రావడంతో కావలి రైతులు సంతోషంగా ఉన్నారని, వరదల ప్రభావం వల్ల ఇలాంటి ప్రమాదం లేకుండా ఎదుర్కొన్న అధికారులకు అభినందనలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు.శనివారం ఆయన టిడిపి కార్యాలయంలో ఇరిగేషన్, సోమశిల అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.కావలి యోజకవర్గంలో అత్యధిక వర్షపాతం పడటంతో ఇరిగేషన్ సంబంధించిన చానల్స్,బ్రిడ్జిలు, చెరువులు మరియు డ్రైవ్స్ దెబ్బతిన్నాయి దానికి కారణంగా నీటి సంఘాల ధ్యక్షులు,చెరువు అధ్యక్షులు,గ్రామస్తులతో మాట్లాడి దెబ్బతిన్న చెరువులు డ్రైనేజ్ కు సంబంధించి 316 పనులకు గాను 2832.26 లక్షలు రూపాయలు ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్గారికి ప్రతిపాదన పంపడం జరిగింది అని అన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి రైతులు రెండు పంటలు పండించుకున్న తర్వాత కూడా మళ్లీ వర్షాలు పుష్కలంగా కురిసి చెరువులు నిండుకుండలా ఉండడంతో మూడో పంట కూడా రైతులు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ వరదల కారణంగా ప్రతి చెరువు దగ్గర ఇరిగేషన్ అధికారులు అందుబాటులో ఉంటూ ముందస్తు చర్యలు తీసుకొని ఏ ఒక్క చెరువు కూడా తెగకుండా చూసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇరిగేషన్, సోమశిల, మరియు డ్రైనేను డిపార్ట్మెంట్ ఒక టీం గా ఏర్పడి సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.ఇలాంటి అధికారులు, సిబ్బంది కావలి నియోజకవర్గం లో ఉన్నందుకు ఎంతో సంతోషమన్నారు. అందరము కలిసి రైతులు సస్యశ్యామలంగా ఉండేందుకు కృషి చేద్దామన్నారు.ఈరోజు కావలిలో త్రాగునీరు,సాగునీరు పుష్కలంగా ఉండేందుకు కారణం వరుణ దేవుడైతే ఒకపక్క రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న శ్రీరాముని పాలనందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనత అన్నారు.ఇరిగేషన్ అధికారులే కాకుండా,విద్యుత్, పోలీస్, పారిశుద్ధ్య శాఖలు కూడా తుఫాను ఎదురుకునేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, అలాంటి రైతు కష్టం తీరాలంటే పంటలు వేసుకునేందుకు పుష్కలంగా నీరు ఉండాలన్నారు. తుఫాన్ వరదల వల్ల ప్రతి రైతు కూడా ఈ రోజు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సోమశిల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by S R PALLI RAMESH KUMAR, Printed at vsr publications Kadapa 6/107 B.MATAM-516503, YSR KADAPA, ANDHRAPRADESH Editor :- S R PALLI RAMESH KUMAR Mobile.No :- 9000493179 https://www.andhravartha.in

# బుచ్చిరెడ్డి పాళెం మార్కెట్ త్వలోనే ప్రారంభిస్తాం

**పి4 విధానంలో మార్కెట్ నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు.**

**గ్రేడ్ 2 హోదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.**

**బుచ్చి మార్కెట్ తరహాలోనే దాతల సహకారంతో పి4 విధానంలో కోవూరులో మార్కెట్ నిర్మాణం చేపడతాం.**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**(ఆంధ్ర వార్త )నెల్లూరు బ్యూరో బుచ్చిరెడ్డిపాలెం నవంబర్ 1:** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో పి4 విధానం ద్వారా మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు వచ్చిన తేజా డెవలపర్స్ సంస్థ ఎండి శ్రీనివాసులు రెడ్డిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. బుచ్చి పట్టణంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కాంప్లెక్స్ ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న బుచ్చి పట్టణ ప్రజావసరాలను దృష్ట్యా మార్కెట్ విస్తరణ చేపట్టామన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ చేతుల మీదుగా త్వరలోనే నూతన మార్కెట్ ప్రారంభోత్సవం చేస్తారన్నారు. గతంలో 24 షాపులు వున్న మార్కెట్ కాంప్లెక్స్ లో ఇప్పుడు కొత్తగా 61 షాపులు నిర్మించడంతో మున్సిపాలిటీకి ఆదాయం పెరగడంతో పాటు 40 మందికి ఉపాధి దొరికిందన్నారు. గ్రేడ్ 2 హోదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ కాంప్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. బుచ్చిరెడ్డి పాళెం తరహాలోనే కోవూరులో కూడా పి4 విధానం ద్వారా నూతన మార్కెట్ నిర్మాణం చేపడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న బుచ్చి మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, తేజా డెవలపర్స్ సంస్థ ఎండి శ్రీనివాసులు రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, పార్టీ సమన్వయ కర్త కోడూరు కమలాకర్ రెడ్డి పట్టణ టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అవ్వ తాతల మొహంలో ఆనందం వెలువ

**ఉదయం 6 గంటలకి పింఛన్ పంపిణీ టిడిపి ప్రభుత్వమే**

**వల్లప్పడు టిడిపి నాయకులుగూడాల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ షేక్ ఖాజా హుస్సేన్**



**(ఆంధ్ర వార్త )నెల్లూరు బ్యూరో మర్రిపాడు నవంబర్ 1 :** కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ఉదయం 6 గంటలకే వృద్ధులకు దివ్యాంగులకు వితంతువు లకు రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు అల్లంపాడు గ్రామంలో టిడిపి నాయకులు గూడాల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ ఖాజా హుస్సేన్, సచివాలయ సిబ్బంది కలిసి ప్రతి ఇంటికి తిరిగి అవ్వ,తాతలకు పెన్షన్లు అందజేశారు.

# మా జెండా తెలుగుదేశం.. మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్.

**అసమ్మతి లేదు.. వర్గాలు లేవు, పరాభం లేదు, వైసిపి పై విజయం సాధించాం,.**

**వైసిపి కుట్రలు, తిప్పి కొడతాం.. స్థానిక ఎన్నికల్లో విజయాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కానుకగా ఇస్తాం..**









**( ఆంధ్ర వార్త) నెల్లూరు బ్యూరో వింజమూరు నవంబర్ 01:** మా జెండా తెలుగుదేశం అని మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని మేమంతా ఒకటేనని, మా మధ్య వర్గ విభేదాలు లేవని, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు, వనిపెంట సుబ్బారెడ్డి, , మాజీ ఎంపీపీ, ఇనగనూరి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం మండల నాయకులు అందరు ఒకే వేదికపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ వైసిపి పార్టీకి ఉన్న పత్రికలో రోత రాతలు రాస్తున్నారని, మా మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని, మాకు వర్గాలు లేవని మాదంతా తెలుగుదేశం కుటుంబమని, మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు. వింజమూరుకు చెందిన ఒక వైసీపీ నాయకుడు చేసిన కుట్ర ఫలించలేదు అన్నారు. అందుచేత వారి దినపత్రికలో అబూత కల్పనలతో రాశారన్నారు. మా కుటుంబంలో చిన్న చిన్న మనస్పర్ధలు ఉంటే మేమే సర్దుకుంటామని, వాటిని రాజకీయం చేసేందుకు కుటీల ప్రయత్నాలు చేశారన్నారు. గతంలో అనుకున్న ఒప్పందం ప్రకారమే, ఇదంతా జరిగిందని, మాలో ఎవరు గెలిచినా ఒకటేనన్నారు. అలా జరిగి ఉండకూడదని, ఇప్పటికి కూడా ఎందుకు జరిగిందో అర్థం కావడం లేదన్నారు. మా అందరి లక్ష్యం ఒకటేనని వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీని ఎదుర్కొని, టిడిపి విజయాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, అడుగుజాడల్లో నడిచి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడం మా అదృష్టంగా భావిస్తామన్నారు. ముగ్గురు నాయకులు కలసికట్టుగా చేతులు కలుపుకొని విక్టరీ చూపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కాటం రమణారెడ్డి, దంతులూరి వెంకటేశ్వర్లు, పాములపాటి మాల్యాద్రి, గురజాల వాసు నాయుడు, షేక్ రఫీ, గంగపట్ల హాజరత్, గవ్వల మల్లికార్జున, ఉప్పుటూరు రత్నం, గాలి శేషయ్య,ఎంరాయుడు,తిరుపతిఆచారి, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కే ఎస్ నాయుడు, బి జయంత్ రెడ్డి, జి రామచంద్రారెడ్డి, భోజనపు ఆనంద్, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ



**(ఆంధ్ర వార్త) నెల్లూరు బ్యూరో సీతారామపురం (నవంబర్ 1):** మండలంలోని రంగనాయుడుపల్లి, అయ్యవారిపల్లి పూసల కాలనీ, బాలాయపల్లి అంగన్వాడీ కేంద్రాలను శనివారం ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షాను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణతోపాటు పౌష్టికాహారం పంపిణీలో సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారుల ఎత్తు, బరువులను పోషణ్ ట్రాకర్ యాప్ తో పాటు రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం అందిస్తూ ప్రీస్కూల్ హాజరు పెరిగేలా చూడాలన్నారు.అనంతరం రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారుద

# నేడు నెల్లూరులో మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి వేడుకలు.



**(ఆంధ్రవార్త)నెల్లూరు బ్యూరో సీతారామపురం (నవంబర్ 1):** దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్‌రెడ్డిజయంతికార్యక్రమం నేడు నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఉదయం10.00 గంటల నుండి జరుగునని సీతారామపురం మండలం వైసీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.మేకపాటి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజాప్రతినిధులకుప్రతిఒక్కరూహాజరు కావాల్సిందిగా ఆయన కోరారు

# వింజమూరులో "ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్" ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల..!

**??వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే**

**( ఆంధ్ర వార్త )నెల్లూరు బ్యూరో వింజమూరు నవంబర్ 1న :** వింజమూరు మండల కేంద్రంలో







బయ్యపురెడ్డి రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్" కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ం వింజమూరులో నూతనంగా ప్రారంభమైన "ముత్యాలమ్మ తల్లి మ్యారేజ్ ఈవెంట్స్"స్థానిక ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో సమగ్ర సేవలను అందించి ఈ సంస్థ మరింత అభివృద్ధి చెంది, ఈ ప్రాంతంలో విశ్వసనీయమైన ఈవెంట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తూ రవిశంకర్ రెడ్డి మరియు ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బైరవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం



**(ఆంధ్ర వార్త) దుత్తలూరు నవంబర్ 1:** శనివారం దుత్తలూరు మండలం బైరవరం పంచాయతీలోనిబైరవరంగ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలోభాగంగాఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తెలుగు యువత నాయుకులు చింతగుంపల కృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉదయం 7 గంటల నుంచి సచివాలయం సిబ్బందితో కలిసి వెళ్లి వృద్ధులకు 4000 వికలాంగులకు6000డయాలసిస్ పేషెంట్లకు 10000పూర్తిగామంచానికి అంకితమైనవాళ్లకి 15000 ప్రతి నెల 1 తేదీన పెన్షన్ పంపిణి కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

# పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాధవరావు.

**ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ.**



**(ఆంధ్ర వార్త) నెల్లూరు బ్యూరోజలదంకినవంబర్ 1:** ప్రభు త్వం తూచా తప్పకుండా సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ఉదయం 6గంటలకేవృద్ధులకు దివ్యాం గులకు, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల ఆదేశాల మేరకు జలదంకి మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లను కూటమి నేతలతో కలిసి అందజేసిన జలదంకి ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు యాదవ్

# ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ గా చేయాలి....!




**(ఆంధ్ర వార్త) నెల్లూరు బ్యూరో ఉదయగిరి నవంబర్ 01:** ఉదయగిరి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ తరపున ఉదయగిరి మండల డిప్యూటీ తహసిల్దార్ షేక్ షాజియా మేడం కి ఉదయగిరిని కేంద్రంగా చేసుకొని ఉదయగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింద. ఎందుకంటే ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త రెవిన్యూ డివిజన్ల ఏర్పాటు గురించి కసరత్తు చేసే క్రమంలో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం మూడు రెవెన్యూ డివిజన్లో విస్తరించి ఉంది ఈ విధంగా ఉండడం వలన ఇక్కడ ఉండే ప్రజలకు చాలా కష్టాలు ఎదురయ్యే పరిస్థితి ఉంది కొంతమంది ఆత్మకూర్ డివిజన్ కు వెళ్లాల్సి ఉంది కొంతమంది కావలి డివిజన్ కు కొంతమంది కందుకూర్ డివిజన్ కు వెళ్లి వాళ్ళ పనులు చేసుకోవాలంటే చాలా ఘోర ప్రాంతాలకు వెళ్లి కష్టాలు పడేటువంటి పరిస్థితి ఉంది ఈ పరిస్థితి నుండి ప్రజలు బయటపడాలంటే ఉదయగిరి కేంద్రంగా చేసుకొని ఉదయగిరి రెవిన్యూ డివిజన్ ఒకటే మార్గమని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు కాబట్టి దీన్ని ఈ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాల్సిందిగా కోరడం జరిగింది అదేవిధంగా పెన్షనర్స్ అసోసియేషన్ తరపున మన ఉదయగిరి శాసనసభ్యులైనా కాకల సురేష్ కూడా వినతిపత్రాన్ని పంపడం జరిగింది కాబట్టి శాసనసభ్యులైనా కాకర్ల్లో సురేష్ స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి ఉదయగిరి కేంద్రంగా ఉదయగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు ప్రయత్నం చేసి సాధించాల్సిందిగా విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయగిరి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన షేక్ ఖాదర్ బాషా, ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ బాషా, కోశాధికారి షేక్ అబ్దుల్ రషీద్, మరియు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి అహ్మద్ ,పెన్షన్ ఆర్ అసోసియేషన్ సభ్యులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర వార్త

ఆదివారం 02 - 11 - 2025

# తూర్పు కనుమలను కాపాడండి



తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు... తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు, వంకలు ఎండిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించాలి. ఈ వాగు వంకల పరీవాహక ప్రాంతంలో చెట్లు లేకపోవడంతో వన్య మృగాలు, పలు జాతుల పక్షులు అంతరించిపోయాయి. గిరిజనులకు కూడా అడవి నుంచి వచ్చే ఫలసాయం తగ్గిపోయింది. కేవలం చింత, పనస వంటి అటవీ ఫలసాయం మాత్రమే ప్రస్తుతం గిరిజనులకు లభిస్తోంది. వీరికి ఆదాయం లేకపోవడంతో మనుగడ సమస్య ఏర్పడింది. వీరు ఇప్పుడు మైదానాలకు వలసపోతున్నారు. ఈ పరిస్థితిని తప్పించేందుకు ప్రభుత్వం ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించాలి. ఉత్తరాంధ్రకు రాబోయే నీటి కొరతను తప్పించాలంటే ఆ వాగు వంకల ప్రవాహాల వెంట మనం అడవులను సృష్టించాలి. విస్తృతంగా పండ్ల మొక్కలను నాటాలి. స్థానికంగా ఉండే మొక్కలతో అడవులను పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడినవాళ్లం అవుతాము. కాఫీ ప్లాంటేషన్లకు నీడ కోసం వాడుతున్న సిల్వర్, ఓక్ వంటి విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని తగ్గిస్తే మంచిది. స్థానికంగా పెరిగే తెల్ల మద్ది, నల్ల మద్ది, మామిడి, జామ, ఉసిరి, చింత వంటి మొక్కల ద్వారా అడవులు పెంచి కాఫీ, మిరియాల వనాలను వృద్ధి చేయాలి. తద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. జంతువులకు, పక్షులకు ఆహారమూ లభిస్తుంది. తూర్పు మన్యంలో నిమ్మ జాతి మొక్కలు విరివిగా పెరుగుతాయి. కాబట్టి నిమ్మ, నారింజ, బత్తాయి, కమల, పంపర పనస వంటి మొక్కలను పెంచాలి. మన్యంలో పండే రాజ్మా చిరుధాన్యాలు వంటి ఉత్పత్తులను కూడా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చవచ్చు. మిరియాలు, కాఫీ, పసుపు, పనస ఆధారంగా మనం విలువ జోడించే సముదాయాలను రూపొందించటం వల్ల వేలాది మంది గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. ఈ మన్యంలో పనస ఎక్కువగా పండేందుకు అనుకూలమైన వాతావరణం ఉంటుంది. అయితే పనస తక్కువగా పండే రాష్ట్రాల్లో పనస విలువ ఆధారిత ఉత్పత్తుల మీద ఎక్కువ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ విస్తృతంగా పనస పండే తూర్పు మన్యంలో ఈ సౌకర్యాలు గానీ, శిక్షణ గానీ లేదు! స్థానికంగా లభించే వెదురు, కలపతో వస్తువులు, బొమ్మలు తయారు చేయడం గిరిజనులకు నేర్పించాలి. ఇది వారికి ఆదాయాన్ని ఇస్తుంది. పండిన పంటకు విలువ జోడించడం మీద కూడా వారికి శిక్షణనివ్వాలి. వారు తరతరాలుగా ఆచరిస్తున్న కళలను ప్రభుత్వం పునరుద్ధరించాలి. ఇలా పర్యావరణంపై దృష్టి పెట్టడం ద్వారా నాలుగైదు సంవత్సరాల్లోనే తూర్పు మన్యాన్ని దట్టమైన అడవిగా, వర్షాన్ని గ్రహించే మంచి వనాలుగా మార్చవచ్చు. గిరిజనులున్న భూముల్లో అడవులతో పాటు వ్యవసాయ పర్యాటకాన్ని రూపొందించవచ్చు. ఇప్పటికే ఉన్న పర్యాటకానికి ఈ వ్యవసాయ పర్యాటకం ఊతం ఇస్తుంది. కొత్తగా ఉపాధి అవకాశాలు సృష్టించడానికీ వీలు కలుగుతుంది.

## మీ మెదడుకి పదును ఈ చిత్రం.. గొర్రెపిల్లలో ఉన్న ముఖాలు ఎన్నో చెప్పుకోండి చూద్దాం

అర్ష్‌దీప్ సోని అనే వినియోగదారు ఫేస్‌బుక్‌లో ఒక ఆప్టికల్ భ్రమ చిత్రాన్ని షేర్ చేశారు. ఇది



నెటిజన్లను కలవరపెడుతోంది. మొదటి చూపులో ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్ల చిత్రంలా కనిపిస్తుంది. అయితే కళాకారుడు ఈ చిత్రంలో చాలా మానవ ముఖాలను తెలివిగా దాచిపెట్టాడు. ఈ ముఖాలను కనుగొనగలిగే వారిని మేధావులు అంటారు. ప్రస్తుతం ఒక ఆప్టికల్ భ్రమ చిత్రం సోషల్ మీడియాలో చక్కట్లు కొడుతోంది. ఇది మేథస్సుకి పదును పెడుతుంది. దీనిలో ఇంటర్నెట్ వినియోగదారులు గొర్రెపిల్లలా కనిపిస్తున్న ఆప్టికల్ భ్రమ ఫోటోలో దాగి ఉన్న మానవ ముఖాలను కనుగొనమంటూ సవాల్ విసిరారు. ఇటువంటి ఫోటో పజిల్స్ పరిశీలన నైపుణ్యాలను మెరుగుపరచడమే కాదు మీ విమర్శనాత్మక ఆలోచనను కూడా పెంచుతాయని తెలిసిందే. ఈ ఆప్టికల్ ఇల్యూషన్‌ను అర్ష్‌దీప్ సోని అనే యూజర్ ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. ఇది నెటిజన్లను ఆశ్చర్యపరిచింది. మొదటి సారి చూస్తే ఈ ఫోటోలో ఉంది ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్లలా కనిపిస్తుంది. అయితే ఇది సాధారణ చిత్రం కాదు. ఇందులో కళాకారుడు చాలా మానవ ముఖాలను కూడా తెలివిగా దాచిపెట్టాడు. వాటిని గుర్తించే వ్యక్తిని మేధావి అని పిలుస్తారు. అయితే ఈ ముఖాలను వెంటనే గుర్తించడం కష్టం. అందుకే దీనిని ఆప్టికల్ భ్రమకు సరైన ఉదాహరణగా పిలుస్తున్నారు. ఈ డ్రాయింగ్‌లో మీరు ఎన్ని దాచిన ముఖాలను కనుగొనగలరనేది నిజమైన సవాలు. మరి మీరు ఈ సవాలును స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారా? ఇప్పుడు క్రింద ఇవ్వబడిన చిత్రాన్ని జాగ్రత్తగా చూసి.. మీరు ఎన్ని ముఖాలను చూశారో మాకు చెప్పండి? మీరు 5 , 10, 15 ముఖాలా అనేవి గుర్తించండి. వాస్తవంగా ఈ ఫోటోలో ఎన్ని ముఖాలు దాగున్నాయో గుర్తించడం నిజమైన సరదా.. అవును నిజంగా ఆ ఫోటోలో దాగున్న ముఖాలను కనుగొనడం ఒక ఫన్నీ ఫీలింగ్..


## ఈ కూరగాయను తక్కువ అంచనా వేయకండి.. ఎన్నో రోగాలకు మందు ఇది..!





అందరూ ఎక్కువగా ఇష్టపడే కూరగాయల లిస్ట్ లో వంకాయ ఉండకపోవచ్చు. కానీ దీనిలో ఉన్న పోషకాల విలువ మాత్రం చాలా ఎక్కువ. ఇది ఎన్నో వ్యాధులతో పోరాడే శక్తిని సహజంగా ఇవ్వగలదు. దీని రుచి నచ్చక తినని వాళ్లైనా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ప్రతిరోజూ తినే అలవాటు చేసుకుంటారు. రోజువారీ ఆహారంలో మనం ఎన్నో కూరగాయలు వాడుతాం. కానీ కొన్ని సార్లు వంకాయను తినం.. ఎందుకంటే దాని రుచి నచ్చదని అంటాం. కానీ మనం దీన్ని పూర్తిగా తినకపోవడం ఆరోగ్యానికి ఉపయోగపడే గొప్ప ఔషధాన్ని దూరం చేసుకున్నట్లే అవుతుంది. వంకాయలో ఫైటోన్యూట్రియంట్స్ అనే రసాయనాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి మెదడులోని నర కణాల మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తాయి. దాని వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మతిమరుపు తగ్గుతుంది. ఇందులో ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల రోజూ తింటే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలం తగ్గకుండా ఉండాలంటే వంకాయ మంచి సహాయం చేస్తుంది. వంకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మాంగనీస్ శరీరంలోని కణాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడి.. క్యాన్సర్ కణాలు పెరగకుండా నియంత్రిస్తాయి. వంకాయలో ఐరన్ ఉండటం వల్ల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచే అవకాశం ఉంటుంది. దీన్ని తరచుగా ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనత (ఎనిమియా) సమస్యలను తగ్గించవచ్చు. నీరసంగా, అలసటతో ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. డయాబెటిస్ ఉన్నవారు కూడా వంకాయ తినవచ్చు. ఇందులో ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. వంకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల మాటల ప్రకారం.. వంకాయ నిద్రలేమి లాంటి సమస్యలకు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలోని అధిక వేడిని తగ్గించి, తల నొప్పి, మలబద్ధకం, గొంతులో గరగర, వాంతులు, శరీరంలో వాపులు, వాత రోగాలకు ఉపశమనం ఇస్తుంది. మొదటి దశలో ఉన్న కిడ్నీ రాళ్లను కరిగించే గుణం కూడా దీనిలో ఉంది. ఈ కూరగాయను మీరు ఇష్టపడకపోయినా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం విస్మరించలేనివి. రోజూ వంకాయను తక్కువ మోతాదులో ఆహారంలో చేర్చడం ద్వారా మన ఆరోగ్యాన్ని చాలా మెరుగుపరుచుకోవచ్చు.

# కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కంటిలో కనిపించే సీక్రెట్ లక్షణాలు ఇవే!











మానవ శరీరంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని విషాన్ని బయటకు పంపిచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే కిడ్నీల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే ఇప్పుడున్న జీవన శైలీ, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది కిడ్నీ ఫెయిల్యూర్ వంటి చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కళ్లలో పలు లక్షణాలు కనిపిస్తాయంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.


**ఉబ్బిన కళ్లు :** కళ్లు ఉబ్బడం అనేది కొన్నిసార్లు సహజం. అయితే కంటి నిండా నిద్రపోయినా, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తే.. రోజుల తరబడి ఇలానే జరిగితే కాస్త జాగ్రత్తపడాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే. కొన్ని సార్లు మూత్రపిండాలు దెబ్బతింటే కూడా కళ్లు ఉబ్బినట్లు కనిపిస్తాయంట. దీనిని ప్రోటీన్యూరియా అంటారంట. అందుకే ఈ విషయంలో కాస్త జాగ్రత్త అవసరం.

**అస్పష్టమైన కంటి చూపు :** మూత్రపిండాలు ప్రమాదంలో ఉంటే కంటి చూపు అస్పష్టంగా కనిపిస్తుందంట. ఎందుకంటే? అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నవారిలో అవి వారి కంటిలోని రక్తనాళాలను కూడా ప్రభావితం చేయడం వలన దృష్టిలో మార్పు వస్తుంది. ఇది మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపిస్తుందంట.

**కళ్లు పొడిబారడం :** కళ్లు పొడిబారడం కొన్ని సమయంలో సహజం. కానీ తరచుగా కళ్లు పొడిబారడం, కంటిలో దురద వంటి సమస్యలు తలెత్తే జాగ్రత్తపడాలని చెప్తున్నారు వైద్యనిపుణులు. ఎందుకంటే మూత్రపిండాల సమస్యతో బాధపడే వారిలో కూడా ఈ సమస్య ఉంటుందంట.

**కళ్లు ఎక్కువగా ఎరుపు రంగులోకి మారడం :** కళ్లకు ఏదైనా గాయం అయినప్పుడు లేదా, దుమ్ము ధూళి పడినప్పుడు మాత్రమే కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కానీ మీ కళ్లు ఎప్పుడూ ఎరుపు రంగులో ఉంటే మాత్రం తప్పకుండా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలంట. కళ్లు ఎరుపు రంగులోకి మారడం మూత్రపిండాల వ్యాధికి ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులివే.. జాగ్రత్త లేకపోతే కష్టమే!









వర్షకాలం వచ్చిందంటే చాలా వ్యాధులు దండయాత్ర మొదలు పెడుతాయి. వాతావరణంలో మార్పులు, అధిక తేమ వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. మరీ ముఖ్యంగా ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మనం తీసుకునే ఆహారం, నీరు ద్వారా వైరస్ సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్తుంటారు వైద్య నిపుణులు.ముఖ్యంగా ఈ సీజన్‌లో టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా వస్తాయి. కాగా ఈ వర్షకాలంలో వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

టైఫాయిడ్ వర్షకాలంలో టైఫాయిడ్ ఫీవర్ అనేది ఎక్కువగా వస్తుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో కలుషితమైన నీరు, సాల్మొనెల్ల టైఫీ బ్యాక్టీరియా వలన ఈ విష జ్వరం వస్తుంది. కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు ద్వారా ఈ బ్యాక్టీరియా అనేది వేగంగా వ్యాపిస్తుందంట. టైఫాయిడ్ వస్తే విపరీతమైన జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.కొన్ని సార్లు ఇది ప్రాణానికి కూడా ముప్పు తీసుకొస్తుంది. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం పట్ల అస్సలే అశ్రద్ధ చేయకూడదంట.

కలరా , విరేచనాలు : కలరా వ్యాధి అనేది కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన ప్రదేశాల వలన త్వరగా వ్యాప్తిచెందుతుంది. ముఖ్యంగా వర్షకాలంలో చాలా మంది దీని బారినపడుతుంటారు. అందుకే కలరా, విరేచనాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు.

లెప్టోస్పిరోసిస్ :ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ముఖ్యంగా ఎలుకల మూత్రం ద్వారా కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది. భారీ వర్షపాతం, నీరు నిలిచిపోవడంతో బ్యాక్టీరియా ఫామై ఈ వ్యాధి వ్యాపిస్తుంటుంది. దీని వలన జ్వరం, విరేచనాలు వంటి సమస్యలు వస్తుంటాయి.


డెంగ్యూ, మలేరియా :వర్షకాలంలో వచ్చే అంటు వ్యాధుల్లో డెంగ్యూ, మలేరియా కూడా ఒకటి. ఇవి నీరు నిలిచి ఉండటం, అపరిశుభ్రమైన వాతావరణం, దోమలు, కలుషిత ఆహారం తినడం వలన వస్తాయి. చాలా వరకు వర్షకాలం ప్రారంభైన కొన్ని రోజుల్లోనే ఈ కేసులు విపరీతంగా పెరిగిపోతుంటాయి. దీని లక్షణాలు చూస్తే మొదట చలి జ్వరంతో చిన్నగా మొదలై, తీవ్రంగా జ్వరం వస్తుంటుంది. తలనొప్పి, బలహీనత, అలసట ఏర్పడుతాయి.

చికున్‌గున్యా :వర్షకాలంలో వచ్చే వ్యాధుల్లో చికున్ గున్యా ఒకటి. ఇది అపరిశుభ్రత వాతావరణం, కలుషిత ఆహారం వలన వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వారిలో కాళ్లు ఉబ్బడం, కాళ్ల నొప్పులు, విపరీతమైన జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతే కాకుండా ఇది దోమ ద్వారా వ్యాపిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి వచ్చిన వారు దీర్ఘకాలికంగా కూడా ఈ సమస్యలు ఎదర్కొనే అవకాశం ఉంటుందంట.

## ప్రపంచంలో రాత్రి లేని దేశం ఒకటి ఉందని మీకు తెలుసా?

# ఆ దేశ అందాలు చూడానికి రెండు కళ్ళు చాలవు సుమా..

పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. ప్రపంచంలో చాలా ప్రదేశాలు రహస్యాలతో నిండి ఉన్నాయి. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రపంచంలో వాటి ప్రత్యేకతలకు ప్రసిద్ధి చెందిన అనేక దేశాలు కూడా ఉన్నాయి. వాటిని చూడటానికి , వాటి గురించి తెలుసుకోవడానికి ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తారు. రాత్రి లేని దేశం ఉందని మీకు తెలుసా. ప్రజలు సౌకర్యవంతమైన జీవితాన్ని గడిపే ఇతర దేశాలలో ఒకటి నార్వే. ఈ దేశంలో రాత్రి ఉండదు. ఇక్కడ సూర్యుడు 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ ప్రదేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను ఈ రోజు తెలుసుకుందాం. 40 నిమిషాలు మాత్రమే అస్తమించే సూర్యుడు నార్వే యూరోపియన్ ఖండానికి ఉత్తరాన ఉంది. ఇది ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంది. ఈ కారణంగా ఇక్కడ చాలా చల్లగా ఉంటుంది. ఈ దేశంలో సూర్యుడు 76 రోజులు అస్తమించడు. దాదాపు రెండున్నర నెలలు, ఇక్కడ రాత్రి 40 నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఇక్కడ సూర్యుడు అర్ధరాత్రి 12:40 నుంచి 1:30 గంటల మధ్య దాదాపు 40 నిమిషాలు అస్తమిస్తాడు. అందుకే నార్వేని అర్ధరాత్రి సూర్యుని భూమి అని పిలుస్తారు అని పిలుస్తారు. ప్రజలు పండుగ జరుపుకుంటారు నార్వే ప్రజలు మిడ్‌నైట్ సన్‌ను పండుగగా జరుపుకుంటారు. అర్ధరాత్రి బీచ్‌ను సందర్శించడానికి దూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. ఇది మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి సూర్యుడిని చూడటానికి ట్రెక్కింగ్‌కు కూడా వెళతారు. ఈ సమయం ఆ దేశ ప్రజలకు చాలా



ప్రత్యేకమైనది. అందమైన దృశ్యాలు నార్వే దేశంలో అందాలకు కొదవ లేదు. ఇక్కడి అందం ఎంతగా ఉంటుందంటే.. అర్ధరాత్రి బోటింగ్, ట్రెక్కింగ్ చేస్తూ ప్రజలు ఇక్కడ తిరుగుతారు. చాలా దూరం నుంచి వచ్చే పర్యాటకులు ప్రతి సంవత్సరం ప్రజలు నార్వేజియన్ నగరమైన ట్రోమ్సోకు ఉత్తర దీపాలను చూడటానికి వస్తారు. దీనిని అరోరా బోరియాలిస్ అని కూడా పిలుస్తారు. ఈ దీపాలను చూడటానికి ఉత్తమ సమయం నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య ఉంటుంది. ఎందుకంటే ఈ సమయంలో రాత్రులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో సూర్యుడు అస్తమించడు. ఇక్కడ దాదాపు 24 గంటలూ సూర్యరశ్మిని ఆస్వాదించవచ్చు.

